న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక



**శంకరపట్నం/ జనవరి 29**
శంకరపట్నం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. అధ్యక్షులుగా చౌడమల్ల సంపత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి గా బొంగోని కుమార్, కోశాధికారి మొల్గురి రమేష్,గౌరవ అధ్యక్షులు గుర్రం రాములు, ఉపాధ్యక్షులు మనోచారి, గోరిమియా, సలహాదారులు గాజుల స్వామి, సహాయ కార్యదర్శి సుద్దాల కుమార్, దొగ్గల ప్రకాష్, ఆర్గనైజర్ సెక్రెటరీ రాచర్ల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఎండి అజీమ్, వాసు మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చౌడమల్ల సంపత్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు యూనియన్ అభివృద్ధి పై ఫోటోగ్రాఫర్ల సమస్యపై పోరాడుతానని పేర్కొన్నారు.

# ఆరు గ్యారంటీల పేరుతో ఆగం చేస్తున్న కాంగ్రెస్

## - వెంటనే ఆరు గ్యారంటీలు రాష్ట్రం అంతటా అమలు చేయాలని బిజెపి ధర్నా

**శంకరపట్నం/ జనవరి 29**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలు పేరుతో సామాన్య జనాన్ని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటూ ఆగం చేస్తుందని, రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అర్హులైన ప్రజలందరికీ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కేవలం మండలానికి ఒక్క గ్రామంలోనే అమలు చేయడానికి నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ శంకరపట్నం మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి 6 గ్యారంటీల అమలు పేరుతో ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిపించుకుంటూ ఆగం చేస్తుందని,వారు హామీ ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదని తద్వారా ప్రజలు అయోమయంతో పాటు ఆగమవుతున్నారని వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాలను అందించాలన్నారు. లేనిపక్షంలో అన్ని గ్రామాల రైతులతో పాటు లబ్దిదారులతో ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు అర్థం పర్థం లేకుండా చెప్పే వాటికి చేసే వాటికి పొంతన లేకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.ఇటీవల ప్రకటించిన నాలుగు పథకాలకు సంబంధించి కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆడుతున్న రాజకీయ క్రీడ మాత్రమేనని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు కార్యక్రమాన్ని ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులకు రెండు పంటల పెట్టుబడి బాకీ పడిందని అన్నారు. ప్రస్తుతం మండలానికి ఒక గ్రామం అంటూ రాష్ట్రంలో 612 గ్రామాలకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేయడం మిగతా 12157 గ్రామాలకు ఎగనామం పెట్టడం లో అంతర్యం ఏమిటని?ఇక ఇందిరమ్మ ఇండ్ల విషయానికి వస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పథకాన్ని కొనసాగిస్తామని చెబుతున్న కాంగ్రెస్ పెద్దలు కేవలం వారి కాంగ్రెస్ నాయకులతో





ఇందిరమ్మ కమిటీలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలకు వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే పథకాలను అందించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.దీనిని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య మాట్లాడుతూ,,సంక్షేమ పథకాలు రాష్ట్రమంతటా అమలు చేకపోవడంతో తన వైఫల్యాలపై ప్రజలు ఏడ తిరగబడతారో అని పద్మశ్రీ అవార్డుల విషయం తెరపైకి తెచ్చి రెచ్చగొడుతున్నారని అన్నారు.ఇటీవల మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాల వర్గం మెప్పు పొందేందుకు మాత్రమే గద్దర్ పేరును ప్రస్తావిస్తూ రాజకీయం చేస్తున్నారని అన్నారు మాల మాదిగల మధ్య వైశమ్యాలను పెంచేందుకు కాంగ్రెస్ నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా రాష్ట్రమంతటా అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,రైతు భరోసా పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్ యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, నాయకులు దొంగల రాములు, కోయడ కుమార్ యాదవ్, రాసమల్ల శ్రీనివాస్,బిజిలి సారయ్య,కొండల్ రెడ్డి,చుక్కల శ్రీకాంత్,నిమ్మశెట్టి సంపత్, గూళ్ళ రాజు,పోతునూరి రాజు,బొజ్జ సాయి ప్రకాష్, దాసరి సంపత్,మహిపాల్, ప్రశాంత్,సందీప్,సాయిలతో పాటు వివిధ గ్రామాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి





**శంకరపట్నం/ జనవరి 29**
నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా శంకరపట్నం మండలం తాడికల్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిదా బుధవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని మందులు వ్యాక్సిన్ల నిల్వలను తనిఖీ చేశారు.వ్యాక్సిన్ డోసులను సరైన పద్ధతిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆమె వెంట మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# ద్విచక్ర వాహనం నుండి పడి వ్యక్తికి గాయాలు



**శంకరపట్నం/ జనవరి 29**
కుక్క అడ్డు రావడంతో స్కూటీ మీద వెళ్తున్న వ్యక్తికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన నరహరి ఇంద్రసేనారెడ్డి తన వ్యక్తిగత పనుల నిమిత్తం శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామానికి వచ్చి తిరిగి వెళుతుండగా గ్రామ శివారులో కుక్క అడ్డురావడంతో స్కూటీ అదుపుతప్పి పడి ఇంద్రసేనారెడ్డి కుడికాలు విరిగి రోడ్డు మీద పడ్డాడు.స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ గోపికృష్ణ అంబులెన్స్ లో కరీంనగర్ హాస్పిటల్ కు తరలించారు.

# మేఘా కంపెనీతో 1000 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నా - సీఎం

**- అనంతగిరి అడవుల్లో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నం**
**- బీసీలకు రిజర్వేషన్ పెంచని కాంగ్రెస్ నాయకులను - గ్రామాల్లోకి రానివొద్దు - మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**



**వికారాబాద్ జిల్లా జనవరి 30 :** మేఘా కంపెనీని ఈస్ట్ ఇండియా కంపెనీ తో పోల్చిన రేవంత్ రెడ్డి అదే సంస్థతో ఎందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అంటూ ప్రశ్నించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మెతుకు ఆనంద్ మాట్లాడుతూ... అనంతగిరి అడవులను మేఘా సంస్థకు రేవంత్ వెయ్యికోట్లకు దారాదత్తం చేశారు అన్నారు.మెఘా అనేది ఇంజినీరింగ్ సంస్థ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు కు మేఘాతో ఎలా ఒప్పందం కుదుర్చుకుంటున్నారు ?..అనంతగిరి అడవులను అప్పగించే ప్రయత్నం పై త్వరలోనే ప్రజా మద్దతుతో ఉద్యమం ప్రారంభిస్తాం అన్నారు. వికారాబాద్ రోడ్లను బాగు చేయని సీఎం లక్ష కోట్లు పెట్టుబడులు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారు ..సీఎం రేవంత్ కు టీబీ ఏమిటో లెప్రసి ఏమిటో కూడా తెలియడం లేదు అన్నారు.ముందు రోడ్లు బాగు చేయండి %ఔ%ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు లో మోసాలు జరుగుతున్నాయి %ఔ%బేస్మెంట్ వరకు కట్టుకుంటే డబ్బులు ఇస్తామంటున్నారు ..ఎస్సీ ,ఎస్టీల దగ్గర డబ్బులు ఎక్కడివి ?%ఔ%అన్ని పథకాల్లో మోసమే జరుగుతోంది %ఔ%తూతూ మంత్రంగా మండలానికో గ్రామం లో పథకాలు ప్రారంభించారు.వికారాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలోని ఏ ఒక్క వార్డుల్లో ఎక్కడా పథకాలు ప్రారంభం కాలేదు ..ఉపాధి హామీ కార్డుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు లింక్ పెట్టడం ఏమిటీ ?%ఔ%జాబ్ కార్డుతో సంబంధం లేకుండా భూమి లేని కూలీలు అందరికీ పన్నెండు వేల రూపాయల చొప్పున ఇవ్వాలి %ఔ%రేవంత్ ప్రజలకు ఇచ్చేది తక్కువ ఎగ్గొట్టేది ఎక్కువ అని పథకాలను చూస్తే అర్థమవుతుంది %ఔ%పథకాలకు అర్హులు కావాలంటే ప్రజలు భూములు అమ్ముకునే పరిస్థితిని రేవంత్ రెడ్డి తెచ్చారు %ఔ%బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ లు కాంగ్రెస్ నాయకులను గ్రామాలకు రానివ్వొద్దు అన్నారు.

# సంక్షేమ పథకాలతో మండలం అభివృద్ధి...

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**జనవరి 29 అనంతగిరి** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తుందని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు అమీనాబాద్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల సీసీ రహదారి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయలు పాఠశాల రహదారికి మంజూరయ్యాయని తెలిపారు. ఇతర పార్టీలకు చెందిన నేతలు విమర్శలు మానుకొని అనంతగిరి మండల అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. గ్రామాల సంక్షేమ పథకాల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని చెప్పారు. గత పదేళ్లలో బారాస ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు గృహ నిర్మాణాలు కొత్త మండలానికి రహదారులు ప్రభుత్వ కార్యాలయాల భవనాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బారాస నాయకుల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని తెలిపారు. అనంతగిరి మండలం వడి వడిగా ప్రగతి పదంలో నడుస్తోందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పద్మావతి రెడ్డి సారధ్యంలో మండలం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్, మాజీ వార్డ్ నెంబర్ వెంకట్రామ నరసయ్య, గ్రామ పెద్దలు కీతా లక్ష్మీనారాయణ, మేకల శీను, చిత్తలూరి వీరబాబు, కానుకుర్తి వెంకటేశ్వ,ర్లు సాదే సైదయ్య మీసాల నాగరాజు, బ్రహ్మం ఇరుగు సత్యనారాయణ, బెక్కం చంద్రావు, తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి మాజీ మంత్రి, ఏ.చంద్రశేఖర్ ను ఆహ్వానించిన - మందకృష్ణ మాదిగ



**వికారాబాద్ జిల్లా జనవరి 30 :** ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో నిర్వహించబోయే లక్ష డప్పులు - వేల గొంతుల కార్యక్రమానికి రావాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి ఆహ్వానించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారం వచ్చిన సందర్భంగా వారికి మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతి ప్రయోజనాల కోసం అందరం కలిసికట్టుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉంటామని, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలుబడిన వెంటనే దేశంలోనే మొదటి సారిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో వర్గీకరణ చేపడాతాం అని ప్రకటించారన, దానికి అనుగుణంగానే ప్రభుత్వంతో వర్గీకరణ చేపించె బాధ్యత తనదే అని మంద కృష్ణ మాదిగ కి హామీ ఇచ్చారు. లక్షల డప్పులు లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయబోతున్నది అని, ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి లక్షలాది మంది స్వచ్ఛంద తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేటి నుండి పాలెం జాతర నేడు ప్రారంభమై ఫిబ్రవరి 6వ తారీకు వరకు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలు

**బిజినపల్లి/ జనవరి 30:** బిజినేపల్లి మండలంలో గల పాలెం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అలివేలు మంగ సమత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవములు నేటి నుండి ప్రారంభమై ఫిబ్రవరి 6వ తారీకు వరకు కొనసాగనున్నాయి. దేవస్థానంలో ప్రతిష్టించినటువంటి మూలవిరాట్ ను 1962లో తిరుమల నుండి తీసుకువచ్చి ప్రతిష్టించడం జరిగింది, తిరుమలలో ఉన్నటువంటి వెంకటేశ్వరస్వామి విగ్రహం వలె ఈ స్వామివారి విగ్రహం పోలి ఉండటంతో పాలెం వెంకటేశ్వర స్వామి దేవాలయం రెండవ తిరుపతిగా నాటి నుండి నేటి వరకు వెలుగొందుతున్నది. గ్రామ ప్రజలు మరియు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు స్వామిని దర్శించుకుని స్వామివారి కృప కటాక్షాలు పొందుతున్నారు. దేవాలయంలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఫిబ్రవరి 6వ తారీకు వరకు



కొనసాగనున్నాయి. బ్రహ్మోత్సవంలో భాగంగా దేవాలయం విద్యుత్ కాంతులతో అలంకరించడం ద్వారా చూపరులను ఆకట్టుకుంటుంది. బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు అభిషేకం, కోయిల్ అల్వార్ తిరుమంజనం, తీర్థ ప్రసాద వితరణ, అంకురార్పణ, హంస వాహన సేవ. 31వ తేదీన హెూమ బలిహరణం, గరుడ పొంగలి నివేదన, సంతానం లేని వారికి ప్రసాద వితరణ, బేరి పూజ, హనుమంత వాహన సేవ. 1వ తేదీన ప్రబంధ పారాయణం, హెూమ బలిహరణ, లక్ష పుష్పార్చన, గరుడ వాహన సేవ, ఎదుర్కోల్లు, తీర్థ ప్రసాద వితరణ. 2వ తేదీన ప్రబంధ పారాయణం, శ్రీశ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం, గజ వాహన సేవ. 3వ తేదీన నిత్యారాధన, ప్రబంధ పారాయణం, హెూమ బలిహరణ, పల్లకి సేవ. నివేదన, పల్లకి సేవ, 4వ తేదీన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, రథ హెూమం, స్వామివారి రథోత్సవం (తెరు). 5వ తేదీన ఉద్దాల మహెూత్సవం, అశ్వవాహన సేవ, తీర్థ ప్రసాద వితరణ. 6వ తేదీన హెూమం, పూర్ణాహుతి, చక్రస్నానం, పుష్పయాగం, దేవతా విసర్జన, ద్వాదశ రాదనాలు, ముకబలి, పవలింపు సేవ, పండిత సన్మానము ఉత్సవ పరిసమాప్తి కార్యక్రమాలు ఉండనున్నాయి.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**( కొమరం భీమ్ ఆసిఫాబాద్ ):** కౌటాల మండలం పలు గ్రామంలో ఎంజిఎన్ ఆర్ఈజిఎస్ కింద మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. అందులో భాగంగా బోధంపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామపంచాయితీ భవనం, రూ.5 లక్షలతో సిసి రోడ్డు,పాత కన్నెపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, కన్నెపల్లి గ్రామంలో కరెంటు లైన్ పొడిగింపు, గురుడుపేట్ గ్రామంలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు, కౌటాల్లో ఐదు లక్షల సిసి రోడ్డులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. మండలంలోని తాటిపల్లి లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌటాల నుండి తుమ్మిడిహెట్టి వరకు బీటీ రెన్యువల్ కోసం రూ.8 కోట్ల 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని, టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కనికి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, దాదాపు 50 ఎకరాలు భూ కేటాయింపులు జరిగిన తర్వాత పనులు ప్రారంభిస్తామని, తద్వారా మారుమూల ప్రాంత రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు పశువుల డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు. బెల్లంపల్లి గడ్చిరోలి జాతీయ రహదారి లో భాగంగా కౌటాల మండలం నుంచి వెళ్లే జాతీయ రహదారి వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, అటవీ సమస్యలు పరిష్కరించిన మీదట జాతీయ రహదారి పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ చిరకాల వాంఛయైన ప్రాణహిత ప్రాజెక్టు సాధన కోసం రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలవడం జరిగిందని, కొత్త డిపిఆర్ తయారుచేసి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగితే బాగుంటుందని తెలియజేశామని అన్నారు. రాబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని తెలియజేశారు..ఈ మీడియా సమావేశంలో భాజపా జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, మాజీ సర్పంచ్ యశ్వంత్, తుకారాం, జాడి వసంత్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, శ్రీను, అశోక్, బండు పటేల్, తిరుపతి మేకల, నర్సింగ్ రావు, రావుజి, దత్తు, తిరుపతి, దేవాజి , భరత్, శంకర్, రామయ్య, శంకర్, శ్రీకాంత్, జనార్ధన్, కొండయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.







# పాలెం శివాలయంలో ప్రత్యేక పూజలు



**బిజినపల్లి జనవరి 30:** బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయంలో నిన్న మౌని అమావాస్య ను పురస్కరించుకొని శివ స్వాములు మరియు భక్తులు అభిషేకాలు,ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ పూజారి యాదగిరి మరియు లక్ష్మీనారాయణ గురు స్వామి ఆధ్వర్యంలో శివ స్వాముల ఆటపాటలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు.

## జనావసల మధ్య ఉన్న సెల్ టవర్ తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**ఇబ్రహీంపట్నం, జనవరి 29**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని మహంకాళి నగర్ లో నిర్మాణంలో ఉన్న సెల్ టవర్ ఆపాలని, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కాలనీవాసులు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఇర్గి రామన్న



**చండూర్ జనవరి 29 :**
చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట 4వ వార్డు కి చెందిన పర్వతం కోటేష్ ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. బుధవారం రోజు ఐదవ రోజు కావడంతో విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ చండూర్ మున్సిపల్ కన్వీనర్ ఇర్గి రామన్న బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని చెప్పి, 5000 /- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇర్గి శ్రీను, పర్వతం బాలకృష్ణ, పర్వతం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల కేంద్రంలో హైమ్యాస్ట్ వెలగకపోవడంతో ఎన్నో రోడ్డు ప్రమాదాలు



**కొండమల్లేపల్లి జనవరి 29**
కొండమల్లెపల్లీ లోని దేవరకొండ రోడ్డు లో గల హైమ్యాస్ట్ లైట్లు దాదాపు నెల రోజుల నుండి వెలగటం లేదు దీని వలన రాత్రి 7:00గంటలు అయితే ఈ రోడ్డు వెంట నడిచే పాదచారులకు ద్విచక్ర వాహన దారులకు చాలా ప్రమాదకరం గా మారింది ఈ హైమాస్ట్ వెళగక అంధకారంలో ఉన్న దేవరకొండ రోడ్డు, రోడ్డు ప్రమాదాల కు కారణమవుతుంది కాబట్టి ఇట్టి ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇప్పటికైనా మేల్కొని ఈ హైమ్యాస్ట లైట్ల మరమ్మతుల ను వెంటనే చేయించి ఇట్టి ప్రమాదాలను అరికట్టవలసింది గా ఒక ప్రకటనలో భూతరాజు లింగం తెలపడం జరిగింది బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు,కొండమల్లేపల్లి

## లక్ష డప్పుల వేల గొంతుకల మాదిగల వర్గీకరణ ఫిబ్రవరి 7న సభను విజయవంతం చేయాలని ప్రిన్స్ మాదిగ ఆధ్వర్యంలో



**గుడిపల్లి ( ఉమ్మడి పీఏ పల్లి) మండలం జనవరి 29.**
బుధవారం ఉదయం 11 గంటలకు జరిగినటువంటి ఉమ్మడి పీఏ పల్లి మండలం గుడిపల్లి లో ప్రిన్స్ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పుల వేల గొంతుకల సభను విజయవంతం చేయాలని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తెలంగాణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత తీసుకోవడం మాదిగ జాతికి ఎంతో గర్వకారణంగా భావిస్తున్నాము ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని మందకృష్ణ మాదిగ ఆర్థిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో 50 మంది కార్యకర్తలకు భోజనం ఏర్పాటు చేసి అటువంటి కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

### ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**యాచారం, (జనవరి 29)** అతివేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా తీవ్ర గాయాలై ఒకరు మృతిచెందగా మరొకరు చికిత్స పొందుతున్న సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే
తేదీ 28 రాత్రి 9 గంటల సమయంలో తక్కళ్ళపల్లి గ్రామంలోని ఆర్ వి వి హెచ్చరేస్ లో కూలీలుగా పనిచేసే, ఫాసియాబాద్, కలైబారి, దక్షిణ దినాజ్‌పూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన బాపి రెహమాన్ తండ్రి హబీబుల్ 40 వృత్తి డ్రైవర్, రెండవ వ్యక్తి జుబెల్, 38 అనే ఇద్దరు వ్యక్తులు తమ పని నిమిత్తం వారిస్కూటి %దీతీ.చీశీ:ూ-11-జుచీ%-2632 యాచారం వెళ్లారు. అక్కడ పని ముగించుకొని తిరిగి తక్కళ్ళపల్లి వెళ్తుండగా రాత్రి అందాజ 9 గంటల ప్రాంతంలో, యాచారం నుండి మాల్ వైపు వెళుతుండగా %ు+-05-ూ%-8272 అనే నంబరు గల కారు డ్రైవరు తన వాహనాన్ని అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ స్కూటీ పై వెళ్తున్నా ఇద్దరు వ్యక్తులను వెనక నుండి ఢీ కొట్టగా, ఇద్దరూ కిందపడి తీవ్ర రక్తస్రావం కావడంతో వారిని స్టార్ లైఫ్ హాస్పిటల్, మాల్ కు తరలించారు. డ్యూటీ డాక్టర్ స్కూటీ నడిపిన వ్యక్తి బాపి రెహమాన్ చనిపోయాడని నిర్ధారించారు. తీవ్ర గాయాలైన జుబెల్ అనేవ్యక్తి చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంలో మృతుని భార్య సర్జినా బీబీ 32 ఫిర్యాదు మేరకు యాచారం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యాచారం ఇన్స్పెక్టర్ నరసింహ్మారావు తెలిపారు.

# బండి సంజయ్.. కొప్పు భాష క్షమాపణ చెప్పాల్సిందే







### మాల మానాడు రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, మండలి గోపాల్ డిమాండ్ మాలలకు కుల ద్రోహి.. కొప్పు భాష మతోన్మాదుల్లారా ఖబర్దార్ యాచారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన.. బండి.. దిష్టిబొమ్మ దగ్ధం

**యాచారం ( జనవరి 29):.** యుద్ధనౌక గద్దర్ పై అనుచిత వాక్యాలు చేసిన బిజెపి పార్లమెంటు సభ్యులు బండి సంజయ్, మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పు భాష క్షమాపణ చెప్పాల్సిందే అని మాల మానాడు అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, మండలి గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం యాచారం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం.. నిరసనలో భాగంగా బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. నంది అవార్డులు ప్రకటించారు. అందులో ప్రజా నాయకుడు, ప్రజా కళాకారుడు, ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి, పద్మశ్రీ గద్దర్ కు అవార్డు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన, ఇవ్వకపోవడం మాల సంఘం నేతలు బిజెపి ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. గద్దర్ పై అనుచిత వాక్యాలు చేయడం సరియైనది కాదని పలు ఆరోపణలు చేశారు. మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష మాల కులానికి చెందిన గద్దర్ పై అనుచిత భావజాలం తో మాట్లాడి మాల కులాన్ని తక్కువచేసి మాట్లాడడం ఆయనపై మండిపడ్డారు. మాల కులానికి ద్రోహం చేసిన కొప్పు భాషను , కుల ద్రోహిగా దృవీకరించాలని మాల నేతలు డిమాండ్ చేశారు. మతం మత్తులో కొప్పు భాష మునిగిపోయారని ఎద్దేవ వేశారు. మాల కులానికి అండగా ఉండాల్సింది పోయి... బిజెపి మతం ముసుగులో మాట్లాడడం చాలా దుర్మార్గమని నేతలు మండిపడ్డారు. కొప్పు భాష మాట్లాడిన మాటలు వెంటనే క్షమాపణ చెప్పాలని మాలనేతలు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో భాషకు ఏ ఆపద వచ్చిన మాల కుల సంఘమే అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి బండి మహేష్, భర్త కి జగన్, మనోజ్, హనుమండ్ల కృష్ణ, ధనరాజ్, రవి, మల్లేష్, గోరటి గణేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే... అన్ని కులాల మద్దతు

**-నంది వనపర్తి లో రౌండ్ టేబుల్ సమావేశం**
**-ఫిబ్రవరి 7న లక్ష డబ్బులతో చలో హైదరాబాద్**
**-విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య**



**యాచారం (జనవరి 29):.** ఏ బి సి డి వర్గీకరణ జరగాల్సిందే.. విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలో నంది వనపర్తి లో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మూలి వెంకటయ్య ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏబిసిడి వర్గీకరణకు బ్రాహ్మణ సంఘం శివ పంతులు, ఆర్యవైశ్య సంఘం ఇడికుల్ల యాదయ్య, యాదవ సంఘం వంగూరు సాయికుమార్, ముస్లిం మైనార్టీల మహమ్మద్ బాబర్, ప్రతి ఒక్క కుల సంఘం నుండి వర్గీకరణ జరగాల్సిందేనని మద్దతు పలికారు. ఫిబ్రవరి 7న లక్షతప్పులు, వెయ్యి గొంతులతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి సిద్ధపురం శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్, ప్రధాన కార్యదర్శి పంది సుధాకర్, టైలర్ జంగయ్య, వెంకటరమణ, రాందాస్, బుగ్గ రాములు, ప్రభాకర్, యాదయ్య, వెంకటేష్, శ్రీను, ఎమ్మెస్ ఎఫ్ గ్రామ అధ్యక్షులు ముచ్చర్ల రాకేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం



**మంచాల, జనవరి 29** మంచాల మండలంలో 35 మందికి సీఎంరిలీఫ్ ఫండ్ 1171500/ రూపాయలు చెక్కులను అందజేసిన ఇబ్రహీం పట్నం శాసన సభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి, హనుమంత్ రెడ్డి,ప్రేమకర్ రెడ్డి,పాశం వెంకటేష్ గౌడ్,గణేష్ యాదవ్,శ్రీనివాస్ నాయక్,వేణుగోపాల్,లింగం గౌడ్,సుంకరి పాండు,జైపాల్ రెడ్డి,జిలమోని సత్తయ్య,పాండు,బాలాకోట్,బాలునాయక్,రామదాస్,మరసూరేష్,అంతటి రాజు,కంబాలపల్లి బుగ్గరాములు,రావుల రాఘవ్,చేతల సతీష్,కసరమోని రాజేష్,ఐలయ్య,కుమార్,భారత్ రెడ్డి,విక్రమ్ గౌడ్ ,పండాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వీఐపి సంస్కృతి వల్లనే ప్రయాగ్ రాజ్ ఘటన

**న్యూఢిల్లీ,జనవరి29:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకున్న ఘటనలో 20మందిక పైగా మృతి చెందగా, అనేకమంది గాయపడినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ ఘటనపై స్పందించారు. పాలనా యంత్రాంగం సాధారణ భక్తుల గురించి కాకుండా వీఐపీల తరలింపుపై ప్రత్యేక దృష్టిసారించడమే దీనికి కారణమని ఆయన విమర్శించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'మహా కుంభమేళా లో తొక్కిసలాట ఘటనలో అనేకమంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలవడం చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

## కేంద్రం ఇచ్చే పథకాలపై, కేంద్ర ప్రభుత్వం గుర్తు ఉండాలి

### బిజెపి సీనియర్ నాయకులుకరెడ్ల నరేందర్ రెడ్డి



**షాద్ నగర్ , (జనవరి 29):** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలపై కేంద్ర ప్రభుత్వం గుర్తు ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఉండాలనిభారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం లో బుధవారం సూర్య టుడే తో మాట్లాడుతూ ..కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాష్ట్ర బడ్జెట్లో రాష్ట్ర పెత్తనం ఏమిటని ప్రశ్నించారు . కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్ చెప్పినట్లు ఇప్పటికైనా కేంద్రం నుంచి వచ్చే పథకాలకు కేంద్రం ప్రభుత్వం పేర్లే పెట్టాలని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆవాస్ యోజన పథకం ఎక్కడ పోయింది, వచ్చే రేషన్ కార్డు పైన కూడా కేంద్ర ప్రభుత్వం పేరు వచ్చేలా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు. రుణమాఫీ కాని వారికి మీ సమాధానం ఏంటో చెప్పాలని అన్నారు. రైతుబంధు 15000 ఇస్తానని ఇప్పుడు 12,000 కి ఎంతవరకు న్యాయం సంక్రాంతికి ఇస్తామన్న రైతుబంధులు పొడిగించి జనవరి 26 కి అన్న మీ మాట ఎక్కడ పోయింది రైతు ఖాతాలో ఇంకా డబ్బులు పడలేదు ఎందుకు రైతులను మోసం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు .ఇకనైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆరుట్ల ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మంచాల, జనవరి 29** మంచాల మండల కేంద్రలోని ఆరుట్ల "మోడల్ స్కూల్ లో అడ్మిషన్లు పొందుటకు గాను ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వనిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి. సుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాని 6 నుండి 10వ తరగతి కొరకు జనవరి 6వ తేది నుండి పిబ్రవరి 28వ తేది వరకు. ఆన్లైన్లో భరఖాస్తు చేసుకొవాలని తెలిపారు. 6వ తరగతిలో అన్ని సిట్లకు, 7వ తరగతి నుండి 10వ ఆరగతి వరకు ఖాళీలను మాత్ర మే భర్తీ చేయబడును. ఆన్లైన్లో దరఖాస్తుల కొరకు వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఎస్సి, బిసి, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయలు ఇతర విద్యార్థులకు 200 రూపాయలు ఆన్లైన్ లో పరీక్ష ఫీజు చెల్లిం చాలని సూచించారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఆఫ్లైన్లో ఏప్రిల్ మూడవ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13వ తేదిన ఉదయం 10 నుండి 12 గంటల వరకు అడ్మిషన్లు టెస్ట్ నిర్వహిస్తారని,అదే రోజు ఏడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వ హిస్తారని (ప్రిన్సిపల్ పి. సుప్రియ తెలిపారు. కనక ప్రతిఒక్క విద్యార్థి ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన - ఎమ్మార్వో





**చండూర్ జనవరి 29 :** చండూర్ ఎమ్మార్వో ఆఫీస్ నందు 55 మంది కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపిన చేసిన తహసీల్దార్ దశరథ నాయక్. ఈ కార్యక్రమంలో చండూర్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచులు కోడి గిరి బాబు,నల్లగంటి మల్లేశం, భూతరాజు దశరథ, గుండూరి జనార్దన్, ఎమ్ డి ముజ్జు, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, కారింగు రామూర్తి, భూతరాజు వేణు, బోద వెంకటేశం,బెల్లంకొండ శేఖర్,ఇరిగి వెంకటేశం,చొప్పరి లింగయ్య, కన్నెబోయిన నాగరాజు, ఇరిగి చరణ్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

